# తలుపులు - తాళాలూ

మధురాంతకం రాజారాం



**త**లుపులు, తాళాలూ అంటే ఎందుకో అయిష్టం నాకు! వెళ్ళినంత దూరం వెళ్ళి యింటిముంగిట నిల్చునేసరికి, ఆ ఇల్లు మూసిన తలుపులతో ప్రత్యక్షమైతే ముఖాన చింతనీళ్ళు చల్లినంత బాధగా ఉంటుంది.

మనుషులు లోపలెక్కడో వుంటారు. పిలిచినా వినిపించదు. తలుపుపైన ముష్టిఘాతాలకు గూడా పూనుకుంటే, యిష్టమున్నా లేకున్నా లేచివచ్చి తలుపు తీయడం తప్పనిసరి! కానీ ఆ చిరాకూ, ఆ విసుగుదలా దాచుకోవాలంటే దాగేది కాదుగదా. ద్వారానికివతల మనిషి కనిపించిన తర్వాత ముఖాన రంగులు మార్చుకుని ఎంతోకొంత ఆప్యాయత ఒలకబోయడం జరగవచ్చు. కానీ గొంతు వక్కతో నోరు వగరెక్కిపోయిన తరువాత ఎంత పానకమైనా ఏమంత రుచిస్తుంది?

మానవ నాగరికతా చరిత్రలో గృహ నిర్మాణ దశ ఒక అతిముఖ్యమైన ఘట్టమే కావచ్చు. కాని సరిగా ఆ ఘట్టంలోనే మనిషికి మనిషిపైన అవిశ్వాసం బయల్దేరి వుంటుందని నా అనుమానం! గూళ్ళకుమల్లే, గుహలకు మల్లే యిళ్ళు కట్టుకున్నది చాలక, వున్న కాసంత దారికడ్డంగా తలుపులు పెట్టుకుని నాలుగు గోడలమధ్య ఖైదీలా నక్కి కూర్చున్న మానవుడు తన దుస్థితికి తానెందుకు దుఃఖించడంలేదో నాకర్థంగాదు. అందులోనూ రాతి గోడలైతే ప్రశస్తమా! ఇటుక గోడలైతే శ్రేష్ఠమా! మట్టి గోడలైతే పనికిరావా! దడికట్టుకుంటే అది ఈసడింపుకు కారణమా! అంటే ఏమన్నమాట? తన చెరసాలను తానెంత కట్టుదిట్టంగా కట్టుకుంటే మానవుడి కంతగా పరువు ప్రతిష్ఠలు లభ్యమౌతున్నాయన్నమాట! కేవలం ఈ కారాగారవాసాన్ని మాత్రం లెక్కకు తీసుకుని చూస్తే సెంట్రల్ జైల్లో కాలం గడుపుతున్న ఖైదీకి, బాహ్యప్రపంచంలో నివసిస్తున్న సభ్యమానవుడికీ పెద్దగా విభేదం కనిపించదు. ఎటొచ్చీ ఒకటి రెండు తేడాలున్న మాట నిజం! లోకంనుంచి తనను వేరుచేస్తున్న తలుపుపైన ఆధిపత్యం లేనివాడు నేరస్థుడు. అలా కాకుండా సభ్యమానవుడు తన తలుపును తాను లోపలనుంచి గడియపెట్టుకోనూగలడు, బయటినుంచి తాళం వేసుకోనూగలడు.

మనిషికో యిల్లు. ఇంటికో తలుపు. తలుపుకొక తాళం. తాళానికొక తాళంచెవి. మాయల మరాఠీవాడు ఏడు దీవులకవతలి చిలుకను నమ్ముకున్నట్టుగా, మానవుడు వ్రేలెడంతలేని తాళంచెవిని నమ్ముకోడమే విచిత్రం. తనకు మారుడి ప్రయోజకత్వాన్ని గురించి, తన భార్య రూపాన్ని గురించి మానవుడెలాగైతే చెప్పుకోగూడదో, అలాగే తన తాళంచెవిని యితరులకు ముట్టజెప్పగూడదని చెబుతుంది లోకనీతి. ఒక్కొక్కచోట తాళంచెవిని నమ్మి పెళ్ళాంచేతి కివ్వడంగూడా జరగదు. తాళపుచెవుల బరువునుబట్టి వ్యక్తికి హోదాలభిస్తున్నమాటను నేను కాదనను! కానీ అలాగని తాళపుచెవులు అపనమ్మకానికి గుర్తులని చెప్పడానికి మాత్రం నేను సందేహించను. నాది అలీఘర్ తాళమని ఒకడు! నాది హస్తినాపురి తాళమని మరొకరు. నా తాళానికి ఏడు లీవర్లని ఒకరు! పదకొండని మరొకరు! అయ్యో, నిజమే కావచ్చు. కానీ అణువునే బ్రద్దలు చేస్తుండగా, విశ్వరహస్యాలనే భేదించివేస్తుండగా యిక నీ తాళాలకు భద్రత ఎక్కడ? శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు వుండనే వున్నాయి కదా!

అందుకనే అనంతాకాశమే పైకప్పుగా, విశాల భూవలయమంతా గృహాంగణంగా భావించి హాయిగా ఆనందంగా బ్రతికిన ఆదిమ మానవుడే అదృష్టవంతుడేమో ననిపిస్తుంది. కా

నైతే తలుపులూ, తాళాలూ లేని స్వేచ్ఛా ప్రపంచంలో బ్రతకగలిగితే బాగుండునన్నది ఒక ఆదర్శం మాత్రమే! ఆదర్శం అందంగా వుంటుంది. ఆహ్లాదం కలిగిస్తుంది. ఏమైనా అది ఒక తీయటి కల. కళ్ళు తెరవగానే కల్లగా మారిపోవడం కలయొక్క స్వభావం. ఆ పైన కళ్ళకు కొట్టవచ్చినట్టుగా కనిపించేది నిష్ఠురమైన వాస్తవం. మానవుడి ఊహ ఓ నాణెంలాంటిదైతే దాని కొకవైపున బొమ్మలాంటి ఆదర్శంతో బాటుగా, మరోవైపున బొరుసులాంటి వాస్తవం గూడా వుంటుంది. ఆదర్శాన్ని ఆరాధించకపోయినా తప్పులేదు గానీ, అందువల్లనే యిది బొమ్మనుగురించిన కథ గాదు. మరేమో బొరుసుకు సంబంధించిన ఉదంతం!

చెప్పదలచుకున్నది రంగనాథాన్ని గురించి —


చేయగూడదనుకున్న పనే చేయవలసిరావడం, కలుసుకోగూడదనుకున్న వ్యక్తినే కలుసుకోవలసిరావడం—ఇవన్నీ మానవుడిపైన విధి చేసే కుతంత్రాలు. పనిగట్టుకుని యిక రంగనాథాన్ని కలుసుకోగూడదన్న నిర్ణయానికి నేను రావడం రెండేళ్ళక్రిందటిమాట! కానీ తప్పనిసరి పరిస్థితుల్లో కలుసుకోవలసి వచ్చింది. బస్‌స్టాండునుంచీ రంగనాథం యిల్లు ఓ మైలు దూరంలో వుంది. ఇంకా అయిదుగంటల సైరన్ మ్రోగలేదు. హైస్కూలు కుర్రాళ్ళప్పుడే యిళ్ళకు తిరిగి వెళ్తున్నారు. ఉద్యోగులు, విలాస పురుషులు షికారు బయలేరడానికైనా యింకా కొంత వ్యవధి లేకపోలేదు. నూటికి తొంభైపాళ్ళు రంగనాథం యింటి దగ్గరే వుండవచ్చునని ఆశించాను. మూసివున్న తలుపులు కంటబడేసరికి నా ఆశ సగంమేరకు అడియాసైపోయింది. గ్రుడ్డిలో మెల్లగా తలుపుకు తాళం వ్రేలాడటం లేదు. ఒకవేళ రంగనాథం యింట్లో లేకపోయినా అతడి ఆచూకీ అయినా లభించవచ్చు. పిలిచి చూచాను. తలుపుపైన చేయి వేసుకున్నాను. అయిదు నిమిషాల ఎడతెగని ప్రయత్నానికి ఫలితంగా నోరు నొప్పిపెట్టింది, చేయి స్వాధీనం తప్పింది. గజేంద్రుని మొర నూటిగా వైకుంఠానికే వినిపించగా నా పిలుపు ఆ తలుపు దాటుకుని లోపలి వాళ్ళకువినిపించకపోవడమే అబ్బురం. వినిపించినా తలుపు తీయగూడదని వాళ్ళనుకుంటే యిక వాళ్ళచేత బలవంతంగా ఆపని చేయించడానికి నాకు మంత్ర తంత్రాలేవీ తెలియవు. ఇతరుల అవసరాన్ని గుర్తించడానికి నిరాకరించి, తలుపుకు గడియ పెట్టుకుని లోపల కూర్చుంటే కూర్చున్నారు గానీ, ఆ అవసరం తమకే కలిగినప్పుడు వాళ్ళు తలుపు తెరుచుకుని బయటికి రాకతప్పదు. అందాకా అరుగుపైన్నే బైఠాయించాలన్ననిర్ణయానికివచ్చాను.

పనిలేకుండా పంచపైన కూర్చునేసరికి వీలుచూచుకున్న మనసు సింహావలోకానికి బయల్దేరింది. రంగనాథానికి సంబంధించిన జ్ఞాపకాలు స్మృతిపథంలో మెరపులా మెరసి మాయమైపోసాగాయి—

● ● ●

"మా యింటి తలుపులెప్పుడూ నీకోసం తెరిచే వుంటాయి." అనేవాడు రంగనాథం.

వినివినీ వాడుకైపోయిన తరువాత అందులోని వైచిత్రి స్ఫురించడంలేదు గానీ మొదటిసారిగా ఆమాట విన్నప్పుడు నాకాశ్చర్యం కలుగకపోలేదు. తలుపులు పెట్టడంలో ఉద్దేశం వాటి


బెస్టో

ఎలక్ట్రికల్ డ్రైక్లీనర్స్ అండ్ డైయర్స్

ఏలూరు రోడ్డు, గవర్నరుపేట,
బందరురోడ్డు, పున్నమ్మతోట,
విజయవాడ - 2

ఉలెన్, టెరిలిన్, నైలాన్ కాటన్, ఇంకా అన్నిరకాల విలువైన దుస్తులు సురక్షితమైన ఆధునిక పద్ధతులలో పరిశుభ్రం చేయబడును.

పనితనానికి ప్రసిద్ధి బెస్టో

నెల్లప్పుడూ తెరిచి వుంచడంకాదు. అలా తెరిచి వుంచినట్టయితే ఎదురు చూచిన వ్యక్తులతోబాటుగా ఎదురు చూడని ఉపద్రవాలుగూడా కొన్ని యింటి లోపలికి వాపురించవచ్చు. ఈ నా అనుమానాన్ని కాస్తా బయటికి చెప్పేశానేమో, పకాలున నవ్వేశాడు రంగనాథం!

“భలేవాడివయ్యా శేఖరం! పోటంటే చెవికోసుకుంటానన్న వాడి చేతికి చాకిచ్చి ఏదీ కోసుకో చూద్దామన్నట్టుంది. నీ సందేహం! తలుపులెప్పుడూ తెరిచివుంటాయంటే నీరాక మాకెప్పుడూ ఆనందదాయకమేనని అర్థం. నువ్వేమో పల్లెటూరివాడివి, అరకప్పు మంచి కాఫీ త్రాగాలన్నా ఈ బస్తీకి రాకతప్పదు. నేను వెయ్యిళ్ళ పూజారిని. నువ్వొచ్చిన సమయానికి నేను యింట్లో వుండవచ్చు. ఉండక పోవచ్చు. మా ఆవిడ నీకు క్రొత్తగాదు. బాయిలర్‌లో బొగ్గులువేస్తే అయిదు నిమిషాల్లో వేడినీళ్ళు సిద్ధం! నువ్వు నా కోసం కాచుకుని కూర్చోడం అనవసరం! నీ పాటున నువ్వు నీ స్నాన పానాలు ముగించి హాయిగా ఈ గదిలో రెస్టు తీసుకో…”

పురుషులందు పుణ్య పురుషులు వేరు మాత్రమేగాదు, అరుదు గూడా! అలాగే మిత్రుల్లోగూడా మనసిచ్చే వాళ్ళు, మమకారాలు నెరపేవాళ్ళు అరుదు. రంగనాథం నాతో కలిసి చదువుకున్నవాడుకాదు. సమ వయస్కుడైనాకాదు. నాకన్నా పదేళ్ళు పెద్దవాడు. ఉబుసు పోకకు ఉద్యోగం లాంటిదేదో చేస్తున్నా ఆ ఉద్యోగానికి అతీతమైన పరపతీ, పలుకుబడీ అతనికి సంఘంలో వున్నాయి. దట్టంగా తీగలల్లుకున్న మెట్ట పొలాని కడ్డంగా పరుగెత్తడం ఎంత సులభమో, రామాపురం వీథుల్లో రంగనాథం వెంట బయల్దేరి గమ్యస్థానం చేరుకోడం అంత సులభం! రంగనాథానికి పరిచితుడో, మిత్రుడో, ఆత్మీయుడో కానివాడు ఆ ప్రాంతంలో వుండడని నా నమ్మకం. నాలాంటి పల్లెటూరి వ్యక్తికి ఆతిథ్య సత్కారాలు నెరపడంద్వారా అతడాశింపదగిన ప్రయోజనమేదీ కనిపించదు. లేదంటే రంగనాథం కట్టుకున్న ఒకానొక గాలిమేడకు నేనొక గోడలా, కాకపోతే ఒక దూలంలా ఉపకరించిన మాట నిజం! రంగస్థల చరిత్రలో ఒక అపూర్వ విప్లవాన్ని సాధించి, దేశం పైన జైత్రయాత్ర సల్పగల వ్యాపకంగాగల ఒక నాటక సమాజాన్ని తయారు చేయాలన్నది అతడి ఆశయం. రంగనాథం వూహలోనే పుట్టి వూహలోనే అణగారిపోయిన ఆ సంచార నాటక సమాజంలో నా శాశ్వత సభ్యత్వం. కనిపించినప్పుడల్లా క్రొత్తగా తనకు స్ఫురించినపథకాలను


తప్పక చదవండి!



## నవభారత్ ప్రచురణలు

| | | |
|---|---|---|
| చీకటి గదులు | గోపీచంద్ | 10 00 |
| ప్రేమోపహతులు గతించనిగతం | ,, | 3 00 |
| నేను ఇంతవాణ్ణి ఎలా అయాను | ,, | 2 00 |
| పోస్టుచెయ్యని ఉత్తరాలు | ,, | 3 00 |
| చదువు | కొడవటిగంటి | 6 00 |
| బ్రతుకనేర్చినవాడు | ,, | 3 00 |
| లేచిపోయిన మనిషి | ,, | 3 00 |
| దీపావళి రాజకీయాలు | ,, | 3 00 |
| ధ్రువతార | పెద్దిబొట్ల | 3 50 |
| వెలుగూ వెన్నెలా గోదారి | పోరంకి | 3 50 |
| పెంకుటిల్లు | కొమ్మూరి | 5 00 |
| విషవలయం | ,, | 5 00 |
| జాలిలేని జాబిలి | ,, | 4 00 |
| శారద | ,, | 3 00 |
| మధురక్షణాలు (నాటిక) | ,, | 1 00 |
| సెక్రటరీ | సులోచనారాణి | 5 00 |
| బహుమతి | ,, | 3 00 |
| మహానటుడు (నాటకం) | గొల్లపూడి | 2 00 |
| ఆరు సారా కథలు | రాచకొండ | 1 50 |

నవభారత్ బుక్ హౌస్
ఏలూరురోడ్డు - విజయవాడ

విధానాలను వివరించేవాడు రంగ నాథం. చెబుతున్న రంగనాథానికి, వింటున్న నాకు ఆ ఆలోచన పంచ దారకన్నా, పాయసంకన్నా పరమ రుచ్యంగా వుండేవి.

కానీ పగటి కలలన్నీ నెరవేరవచ్చు నన్న పేరాస మాత్రం నాకేనాశానా వుండేదిగాదు. కళకళకోమేనన్న ట్టుగా కలలు కనడంలోనే కొంత ఆనందం వుంది. పెట్టుబడితో అవసరం లేకుండా విరివిగా లభించే ఈ ఆనం దాన్ని వినడాడుకోవలసిన అగత్యం నాకు కనిపించలేదు. నాటకాలలాగా, సినిమాలలాగా పగటి కలలుగూడా వినోదంగా కాలక్షేపం చేయడానికి సాధనాలు. రంగనాథం ఈ సత్యాన్ని గమనించినట్టులేదు. తీరని కోరికల అలజడి బుర్రలో తేనెటీగల బృంద గానంలాంటిది. దానివల్ల శాంతిమాట దేవుడెరుగు, మనసుకు విశ్రాంతిగూడా లభించదు. భ్రాంతిలోపడి కొట్టుక పోతున్న వాడిలా కనిపించేవాడు రంగ నాథం. కల్లోలసాగరంలో ఈదులాడు తున్న వాడికెదురైన ఏకాంతద్వీపంలా నేనప్పుడప్పుడు రంగనాథానికి తార సిల్లేవాణ్ణి!

"నువ్వా శేఖరం! రా, కూర్చో. ఇదిగో పార్వతీ! మన శేఖరం వచ్చే శాడు" అంటూ అతడు సంబరంలో తలమునకలై పోయేవాడు. "చూడు శేఖరం! నువ్వొచ్చావు గనుక ఈ రోజు నేను ఆఫీసుకు సెలవుపెట్టడం ఖాయం. మధ్యాహ్నందాకా బాతా ఖానీ. సాయంకాలం షికారు. ఆ పైన సినిమా వుండనే వుంది" అంటూ కార్య క్రమం నిర్ణయించేవాడు. పూటపూటకు ఒక పిండివంట చేయమని భార్యకు పురమాయించేవాడు. అడపా దడపా ఈ అతిథిసత్తమ్ముణ్ణి మేపవలవస్తున్నం దుకు యింటి ఇల్లాలు నొచ్చుకుంటుం దేమోనన్న సందేహం కలుగకపో లేదు. కానీ ఆమెగూడా వచ్చారా అన్నయ్యా! మీరు రావడమే పది వేలు! మీ పుణ్యమా అని ఈయన కొంతసేపైనా యింటిపట్టున్నే వుంటారు..." అనడంతో నా సందేహం పటాపంచలైంది, రామాపురం వెళ్ళి సాయంకాలానికల్లా తిరిగొస్తా నని చెబితే యింటిదగ్గర మావాళ్ళు నమ్మేవాళ్ళు కారు. రామాపురంలో వున్న నా మిత్రుడు అంత సులభంగా నన్ను వదిలిపెట్టడని వాళ్ళకు బాగా తెలుసు.

ఇదంతా గడచిన కథ. రంగనాథం రామాపురంనుంచి జిల్లా ముఖ్యపట్టణా నికి కాపురం మార్చడమే నాలుగేళ్ళ క్రిందటిమాట! ఎప్పుడో ఒకప్పుడు రంగనాథం లోకులకందరికీ దిగ్భ్రమ గలిగించే మహత్కార్యం ఒకటి చేయ గలడనైతే నేననుకున్నానుగానీ, ఉద్యో గానికి రాజీనామా యిచ్చి, పల్లెలో పొలమమ్ముకుని ఆ డబ్బుతో పట్టణా నికి తరలి వెళ్ళగలడనిమాత్రం అనుకో లేదు. ఏమిటిలా చేశావని అడిగితే రంగనాథం తేలిగ్గా నవ్వేశాడు. "రామాపురంలో ఏముందోయ్ శేఖరం! ఇక్కడ చూడు—ఎన్ని లారీలు, ఎన్ని మండీలు! ఎంత వ్యాపారం, ఏం కథా! నువ్వు చూస్తూనే వుండు. నాలుగే ళ్ళలో అదృష్టచక్రాన్ని గిర్రున త్రిప్పే స్తాను" అన్నాడు రంగనాథం.

అదృష్టాన్ని పరీక్షించుకోడం కోసం మానవులు ఖండాంతరాలకే పయనం సల్పుతుండగా రంగనాథం పట్టణానికి తరలి వెళ్ళడం, గొప్ప తప్పిదమనీ నేనెలా అభిప్రాయ పడగలను? రామాపురం కంటే పట్టణం పది పన్నెండురెట్లు పెద్దది! అందుకు తగ్గట్టు రంగనాథం జీవిత విధానం గూడా మారింది. పట్టణంలో అతడు కాపురమున్న యింటికి చెల్లించుకుం టున్న అద్దె, రామాపురంలో అతడి నెలజీతంతో సమానం! ఆ యింటి నిండుకూ ఫర్నిచరు. అదనంగా రేడియో. ప్రత్యేకంగా ఆఫీసుగది. ఉదయం అయిదు గంటలకు తలుపు తెరిచింది మొదలు, రాత్రి పదికో పద కొండుకో మళ్ళీ తలుపు మూసేదాకా ఎడతెగని మిత్రసందోహం. అంతులేని చర్చలు. చర్చలకనుపానంగా ప్రక్కనేవున్న హొటల్లో నుంచి పానీయాలు, వాటి కనుబంధంగా బంకులోనుంచీ కిళ్ళీలు, సిగరెట్లు రంగ నాథం పని మోతగావుంది. పట్టణంలో కాపురంపెట్టిన క్రొత్తలో నేను రంగ నాథాన్ని నాలుగైదుసార్లు కలుసు కున్నాను. కలుసుకున్న ప్రతిసారీ నాకు రూఢిగా అవగతమైన విషయ మొక్కటే! పాపం, రంగనాథానికి కొక క్షణమైనా తీరిక లభించడంలేదు. తన కోసమని యింత దూరంనుంచీ నేను వెళ్తే "రావోయ్ శేఖరం! ఇదేనా రావడం? అంతా క్షేమమేకదూ! కూర్చో" అంటూ పొడిపొడిగా నాలుగుమాటలు వల్లించి అతడు మళ్ళీ మిత్రులతో కలిసి యిష్టాగోష్ఠిలో నిమగ్నుడై పోయేవాడు. అప్పటికి నాకేదో నిరాదరణ జరిగిపోయిందని గాదు నేను చెప్పడం! ఆదరణ వెలగ కాయలో గుజ్జులాంటిది. కాయ లోప లికి గుజ్జు యిలా వచ్చిందనిగానీ, కరి మ్రింగిన తరువాత అది ఇలా మాయ మైందనిగానీ ఎవరూ చెప్పలేరు. ఒకప్పుడొకచోట అయాచితంగా లభిం చిన ఆదరం మరొకప్పుడు అదేచోట ఆశించినా లభించకపోవడం సంభవమే! పోగా నాలాంటి దూరంనుంచి వెళ్ళే దాన య్యలనందరినీ రంగనాథం ఆదరిస్తూ కూచోవాలన్న అత్యాశగూడా నాకు లేదు. ఎటొచ్చీ నా కొక్కటే సందేహం! రంగనాథం ఆశయం అదృష్టచక్రాన్ని గిర్రున త్రిప్పడమే ననుకుందాం. కానీ అతడు తన ఆశయ సాధనకోసం తీవ్రంగా కృషి చేస్తున్న సూచనలు కానరావడంలేదు. మాటలవల్ల మామిడికాయలే రాలవు. ఇక అదృష్టచక్రం తిరగడం ఎలా సాధ్యం?

చొప్పదంటు ప్రశ్నలేస్తే పంతులు

గారికి కలిగే చిర కు ఎలాంటిది? నా సందేహాన్ని విన్న ప్పుడు రంగనాథానికి సరిగ్గా అలాంటి సందేహమే కలిగింది. "నీకు తె యదోయ్ శేఖరం! నిమిషాల్లో వంద ర్జించే అవకాశా లెన్నో ‍యిక్కడు న్నాయి. ఆ లోగా కొన్ని దుబారాఖ ర్చులకు మనం వెనుకాడగూడదు. వీ యినంత త్వరగా ఓ లా రీ కొ ంలనుకుంటున్నాను. అదృష్టం కలిసొ ్ అనతికాలంలో ఒక్క లారీయే పది ారీలవుతుంది..." అన్నాడు రంగనాథ ం.

"ఏమౌతుందో మిటో! ప్రస్తుతానికి నేనీ రామందా ంతో వేగలేకపోతున్నాను. మీరింట్లో వుంటే తెలిసినవాళ్ళే, మా ట ల ాగోలతో వెకిలి నవ్వులతో పైకప్పు ఎగిరిపోతుంది. మీరింట్లో లేకపో తే యికసరేసరి. రెండు నిమిషాలకో సారి తలుపు తెరవాలి. "ఇంట్లో లేరు. బజారుకు వెళ్ళారు. కొంతసే ట్లో వచ్చేస్తారు." అంటూ వివరాలు చెప్పి, యిలా యింటి లోపలికి వ స్తానోలేదో మళ్ళీ తలుపుపైన చప్పుడు .."

"చూచావా శే రం! ఇదీ వరస. ఈ రోదన భరించ క నేను దీనికొక ఉపాయం కనిపె ్శాను. ఉండు పార్వతీ, తెస్తానుండు" అంటూ గది లోపలికి వెళ్ళాడు ంగనాథం,

నిర్వెర పడిపోయి నట్టుగా అక్కడే నిల్చుండిపోయింది ంగనాథంభార్య. నేనూ యించుక శ్చర్యంతో గది గుమ్మం వైపు చూస్తు న్నాను, మూరెడు పొడుగు యినుప కొకటి చేతబట్టుకుని రంగనాథం హా ్లోకి వచ్చాడు, రేకుపైన యిత్తడి పోతబోసిన రంగనాథం నామాక్ష రాలు మిలమిలా మెరిసిపోతున్నాయి. పేరుకు చివర రెండు అరలున్నా . జరపడానికి వీలున్న రేకుముక్క మూలంగా ఆ రెండింటిలో ఒక అర ఎప్పుడూ మూసుకునే వుంటుంది.

"ఇదేమిటో తెలుసా పార్వతీ! ఇన్ అవుట్ బోర్డన్నమాట! "ఇన్" బయటకి కనిపిస్తే నేనింట్లోనే వున్నట్టు "అవుట్" కనిపిస్తే నేను బయటికి వెళ్ళినట్టు. ఇకపైన దీన్నిలా గదిలో దాచిపెట్టను. సింహద్వారానికవతల గోడకు తాపడం చేస్తాను. ఎవరొచ్చినా దీనివైపోసారి చూచి నేనింట్లోలేనని తెలిస్తే వక్కా తిరుగుదారిబట్టి వెళ్ళిపోతారు."

"ఏమిటో బాబూ! వా ళ్ళంతటితో తృప్తిపడి వెళ్ళిపోతారని నాకుమాత్రం నమ్మకంలేదు" అంది రంగనాథంభార్య.

నామట్టుకు నాకుమాత్రం ఆ సమస్యను పరిష్కరించడానికి అంతకు యించిన ఉపాయం వుండదనిపించింది. ానీ, ఆ బోర్డు తగిలించిన వేళావిశేషమేమిటోగానీ ఎప్పుడు వెళ్ళినా, ఎన్ని ార్లు వెళ్ళినా రంగనాథం ఇంట్లోఉండే ాడుకాదు. అసలు నేను పట్టణానికి ెళ్ళే అవకాశాలే చాలా తక్కువ. రుదుగా వెళ్ళినప్పుడు రంగనాథం న యింటి గోడకు తగిలించిన బోర్డు ్న పొరబాటుగానైనా "యిన్" అన్న సంకేతం కనిపించేదిగాదు. చివరికో ారి రంగనాథం యోగక్షేమాలను వ్యాపారపరిస్థితులను తెలుసుకో గోరి పల్లెనుంచీ ఒక జాబు వ్రాసిచూచాను! పదిరోజుల్లో ప్రత్యుత్తరం వచ్చింది.

"డియర్ శేఖరం! నువ్వింత వెర్రి బాగులవాడివని అనుకోలేదు. నేనేదో మిత్రుల బెడదనుంచి తప్పించుకోడాని క మా యింటి గోడ కొక బోర్డు తగిలించుకుంటేదాన్ని శిలాశాసనంగా విశ్వసించడం నీ పొరపాటు. ఔనంటే కాదనిలే, కాదంటే అవుననిలే అన్న విరుద్ధవ్యాఖ్యానం బహుశా నీకుతెలిసి వుండదు. నీలాంటివాళ్ళకోసం మరో ఉపాయం కనిపెట్టాను. మా యింటికిప్పుడు ఓ ఫోనుగూడా వుంది. బస్ స్టాండు దగ్గరనుంచీ నువ్వొక ఫోనులోనుంచీ వాకబుచేసి నేనింట్లో వున్నదీ లేందీ తెలుసుకోవచ్చు. ఒకవేళ నేనింట్లో లేకపోతే నువ్వు నా కోసం ఇంతదూరం నడచి రావలసిన శ్రమ తప్పుతుంది. వచ్చినతరువాత ఇప్పుడు తలుపు బాదవలసిన అవసరంగూడా నీకేర్పడదు. బైటనుంచి ఓ బటన్ అదిమితే చాలు, ఇంట్లో ఓ గంట మ్రోగుతుంది."

యాత్రా దర్శనిలో బదరీనాథ్, కేదారినాథ్ యాత్రల్ని గురించి చదివాను. తన యింట్లో వుండగా రంగనాథాన్ని కలుసుకోడం అంతకంటే సులభం కాదేమోనన్న భ్రమ కొద్ది నిమిషాలపాటు నన్నావహించింది. ఐనా క్రొత్తగా అమల్లోకి వచ్చిన టెలి ఫోను తోడ్పాటును సైతం నేమ విడనాడదలచుకోలేదు. బస్ స్టాండు దగ్గర టెలిఫోను సౌకర్యాలున్న మండీలు దండిగా వున్నాయి. ఒకసారి పట్టణం వెళ్ళినప్పుడు ఒక మండీలోనుంచీ రంగనాథానికి ఫోను చేశాను.

బదులు పలికిన కంఠం నాకు పరిచితమైనదిగాదు.

"ఎవరండీ శీతలమా! ... అబ్బే, వినిపించడంలేదండీ! శేఖరమన్నమాట! ... పల్లెనుంచీ వచ్చారా – మంచిపనే చేశారు! అయ్యగారి కోసమా, అరరే ఆయన వూళ్ళోలేరే! ఎక్కడికెళ్ళారంటారా, ఏమో ఎలా చెప్పగలం! నెల్లూరో, గుంటూరో, తెనాలో చెప్పలేం! ఎప్పుడొస్తారంటారా, అది మీ అదృష్టం. వస్తే రాత్రికే రావచ్చు. లేదా నాలుగురోజులు ఆలస్యం కావచ్చు..."

ఫోను క్రింద పెట్టేశాను. బజార్లో పనిచూచుకుని హోటల్లో భోజనం చేసి; ఓ సినిమాకు వెళ్ళి కూర్చున్నాను. అర్ధరాత్రి సమయానికి యింటర్వెల్లో దీపాలు వెలిగాయి. తేనీరు సేవించి వద్దామని స్టాలు దగ్గరికి వెళ్తుండగా, మేడమెట్లు దగ్గర సిగరెట్టు కాల్చుకుంటూ కనిపించాడు రంగనాథం.

"నువ్వు నువ్వేనటయ్యా రంగనాథం! సాయంకాలం నేను ఫోనుచేసినప్పటికి నువ్వింట్లోలేవు. ఎప్పుడొచ్చి

నట్టు? రాగానే యిలా . సినిమాకెందుకు వెంచేసినట్టు?" అంటూ నా ఆశ్చర్యం నేను వెళ్ళబోసుకున్నాను.

"మామూలుగా నౌకరు కుర్రాడు అలాగే చెబుతుంటాడు" అంటూ ముసిముసి నవ్వులు ఒలకబోశాడు రంగనాథం.

నౌకరు కుర్రాడలా చెప్పినందుకు గాదు నాకు విచారం. వాడలా చెప్పడం రంగనాథానికి హితవుగానే వున్నట్టుంది. జరిగిన పొరపాటుకు ఈ పెద్దమనిషి లాంఛనంగానైనా విచారం ప్రకటించడంలేదు. బుర్రకు సమ్మెట పెట్టు తగిలినట్టుగా నా బుర్ర మొద్దుబారిపోయింది. సినిమా పూర్తయ్యేదాకా నోటమాట పెగిలిందికాదు.

కానీ రంగనాథంలో వచ్చిన మార్పును గురించి విపరీతంగా ఆలోచించి బుర్రను పాడుచేసుకోవలసిన అవసరం నాకు కనిపించలేదు. గడచిన రెండేళ్ళలో నేను దాదాపుగా అతణ్ణి గురించి తలపెట్టడమే మానేశాను, అంతరాంతరాల్లో యికమీదట నా అంతట నేనుగా రంగనాథాన్ని కలుసుకునే ప్రయత్నాలు చేయకూడదన్న నిర్ణయానికి గూడా వచ్చాను. అంతా మనమనుకున్నట్టే జరిగితే యిక ఈ ప్రపంచ నాటకం రక్తికట్టదేమో! ఇన్నాళ్ళకిన్నాళ్ళకు మళ్ళీ రంగనాథంతో పనిబడింది. కానీ ఈసారి నేను టెలిఫోను, కాలింగ్‌బెల్ మొదలైన ఉపకరణాలను నమ్మదలచుకోలేదు. స్వయంగా నా కళ్ళనే నమ్మదలుచుకున్నాను.

తరువాతి కథ మీకు తెలిసిందే! వచ్చిచూచేసరికిమిత్రులేకాదు సరిగదా చీమలు దోమలులాంటి క్రిమికీటకాలు చొరబడడానికైనా వీల్లేకుండా తలుపు, కిటికీలు బంధింపబడి వున్నాయి. గోడపైన బోర్డుగానీ బటన్‌గానీ కనిపించటంలేదు. అరుగుపైన కూలబడి పదిహేను నిమిషాలు వేచి చూశాను. వేసిన తలుపు వేసినట్టేవుంది.

ఆ క్షణాన నాకు – లోకానికీ రంగనాథానికీ మధ్య పెనుభూతంలా నిలిచివున్న ఆ తలుపుపైన పట్టరానంత కోపం వచ్చింది. బలంకొద్దీ నాలుగు పిడిగుద్దులు ప్రసాదించి దాన్ని బ్రద్దలు చేసేయాలన్నంత ఉక్రోషంగూడా కలిగింది. నావ ప్రకోపానికే గనుక బలంవుంటే నాకోపతాపాలకే ఆ తలుపు నుగ్గునూచమై పోయివుండవలసింది. అంతపని జరగలేదుగానీ ఆతిథ్యం లభించనందుకు కినిసి కాశీనగరాన్ని శపించబోతున్న దూర్వాస మహర్షికి అన్నపూర్ణ ప్రత్యక్షమైనట్టుగా తటాలున తలుపుతెరుచుకుంది.

"మీరా అన్నయ్యా! ఇంకా ఎవరో అనుకున్నాను. కూచుందురుగానీ లోపలికి రండి" అంది రంగనాథం భార్య.

అలాగైతే పదినిమిషాలకు మునుపు నేను తలుపు తట్టడం ఈమెకు వినిపించిందన్నమాట!

"ఈమధ్య మనుషులు రావడం మరీ ఎక్కువైపోయింది. వచ్చిన వాళ్ళకు బదులు చెప్పలేక ప్రాణాలు పోతున్నాయి. ఏమని చెప్పుకోనన్నయ్యా! నా అవస్థ ఆ భగవంతునికే ఎరుక!"

నిజమే గావచ్చు! సమాజంలో అంతస్థు పెరిగిన కొద్దీ మనుషులతో బెడదగూడా పెరుగుతుంది. గొప్పవాడంటూ ఒకడుంటే అతనికీ ఒకవంద మందైనా ప్రక్కవాళ్ళుండడం లోకసహజం! ఒకవిధంగా అది గర్వకారణంగూడా! ఆమాటే పార్వతమ్మతో చెబుదామనుకున్నాను. చెప్పకపోవడమే మంచిదైంది!

ఆమె చెప్పుకపోతోంది.

"నెలరోజులైంది ఈయన వూరు విడిచివెళ్ళి! ఎక్కడికి వెళ్ళారో తెలియదు. వ్యాపారసాపారాల్ని కట్టిపెట్టి ఆరుమాసాలైంది. ఊరిలో ఎవరెవరికి ఎక్కడెక్కడ ఎన్నెన్ని అప్పులున్నాయో తెలియదు. చిల్లరంగడివాడు రెండువందలదాకా లెక్కచెబుతున్నాడు, ఇంటద్దె నాలుగుమాసాలుగా బకాయి. గంటకొకరుగా, అరగంటకొకరుగా అప్పులవాళ్ళు యింటిపై కొస్తున్నారు. తలుపుపైన సవ్వడి వినిపిస్తే గుండె జల్లుమంటుంది. పగటివేళ నాకెలాగో గడచిపోతుంది. ప్రొద్దుపోయి చీకటి పడితే ఈ లంకంత యింట్లో నా నీడే నన్ను భయపెడుతుంది. పులిమీద పుట్రలాగా ఈ ఎలక్ట్రిసిటీ వాళ్ళొకరు. రెండు నెలలుగా బిల్లు చెల్లించలేదేమో, ఎప్పుడెప్పుడు లోపలికొచ్చి ఈ ఫ్యూజుకాస్తా వూడలాక్కుని వెళ్ళిపోదామా అని చూస్తున్నారు! ఈ యింట్లో రాత్రయ్యేసరికి దీపాలుగూడా వెలుగకపోతే యిక నాగతేమౌతుందో నాకే తెలియడంలేదు..."

ఆ పరిస్థితిలో నాలుగు ఓదార్పు మాటలు చెప్పడంకన్నా నేను చేయగలిగిందేమీ లేకపోయింది. సెలవు తీసుకుని బయటికివస్తూ తలుపువైపొకసారి చూచాను. ఎందుకో ఉన్నట్టుండి దానిపట్ల నాకు గౌరవభావం కలిగినట్లు తోచింది.

ఎందుకని నన్ను నేనే ప్రశ్నించుకున్నాను. ప్రశ్నకు సమాధానంగా నా వెనుకవైపున రంగనాథం భార్య తలుపుమూసి గడియ పెట్టుకుంటున్న చప్పుడు వినిపించింది!

□□□